ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

● ఆర్డీఓ సూర్యనారాయణ రెడ్డి

చీరాల టౌన్: కుంటలు, సొన భూముల్లో అక్రమంగా ఇసుక తవ్వడం, రవాణా చేయడం చేస్తే చర్యలు తప్పవని చీరాల ఆర్డీఓ జి.సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. బుధవారం తోటవారిపాలెం, బోయినవారిపాలెం గ్రామాల్లో సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. సర్వేయర్ చార్లెస్, వీఆర్వోలు శ్రీను, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చినగంజాం: మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు హెచ్చరించారు. బుధవారం చినగంజాం మండలం పరిధిలో ఇసుక అక్రమ రవాణా నివారణలో భాగంగా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆదేశాలు మేరకు ఇసుక ప్రదేశాల్లో పర్యటించారు. అక్కడ ఉన్న రోడ్లపై జేసీబీల సహాయంతో గుంతలు తీయించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. రెవెన్యూ అధికారులు సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఇసుక రవాణా చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ రెడ్డి

మహిళా న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

చీరాల రూరల్: కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న మహిళా న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చీరాల బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి న్యాయవాది జి.కె. ఈశ్వరి రెడ్డి అన్నారు. మహిళా ప్రతినిధిగా ఎంపికైన సందర్భాన్ని పురస్కరించుకుని కొత్తపేటలోని తన నివాసంలో మహిళా న్యాయవాదులతో ఆమె ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

పంగులూరు ఎంపీడీఓగా రామాంజనేయులు

జె.పంగులూరు: పంగులూరు ఎంపీడీఓగా బి. రామాంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల అనంతరం బదిలీల్లో భాగంగా బుధవారం పంగులూరు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మ్యాథ్యూబాబు గుంటూరు వెళ్లారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

చీరాల: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి పోరాడారన్నారు. వారందరినీ ఈ సందర్భంగా స్మరించుకోవాలన్నారు.

రేణుకమ్మ కొలుపుల్లో హనిమి రెడ్డి



పూజల్లో పాల్గొన్న పానెం చిన హనిమి రెడ్డి

అద్దంకి రూరల్: మండలంలోని జార్లపాలెంలో బుధవారం రాత్రి జరిగిన రేణుకమ్మ తల్లి కొలుపుల్లో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పార్టీ నాయకులు హనిమిరెడ్డికి స్వాగతం పలికారు.

నేటి కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకల్లో నియోజకవర్గ పార్టీ సమన్వయ కర్త పానెం చిన హనిమిరెడ్డి పాల్గొంటారని ఆయన కార్యాలయ ప్రతినిధులు బుధవారం తెలిపారు. అలాగే జె. పంగులూరు మండలంలోని కల్లంవారిపాలెం, కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామంలోని ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.

మండల అభివృద్ధికి కృషి

చీరాల టౌన్: మండలంలోని ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేస్తూ పంచాయతీ రాజ్ ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీడీఓ కె.నేతాజీ అన్నారు. బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కార్యాలయం పర్యవేక్షకులు శ్రీనివాసరావు, ఈవోఆర్డీ బాపూజీ, మండలంలోని పంచాయతీల కార్యదర్శులు, కార్యాలయం ఉద్యోగులు నూతన ఎంపీడీవోకు పుష్పగుచ్ఛాలు అందించారు.



ఎంపీడీవో నేతాజీకి పుష్పగుచ్ఛాలు అందిస్తున్న సూపరింటెండెంట్, పంచాయతీ సెక్రటరీలు